

తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

నల్లగొండ - సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

NALGONDA-SURYAPET
YADADRI BHUVANAGIRI

మంగళవారం, 15 అక్టోబర్ 2024


# నిబంధనలు అతిక్రమించిన ఆర్ఎంపీలు

## నకిలీ వైద్యులపై కొరడా..

**కోదాడలో తెలంగాణ వైద్య మండలి తనిఖీలు**

**ముగ్గురు ఆర్ఎంపీలపై కేసులకు రంగం సిద్ధం**





కోదాడ టౌన్ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి): తెలంగాణ వైద్య మండలి ఛైర్మన్ డా.కే మహేష్ కుమార్ ఆదేశాల మేరకు పబ్లిక్ రిలేషన్స్ కమిటీ ఛైర్మన్ డా. నరేష్ కుమార్ ఆదివారం కోదాడలోని ఆర్ఎంపీలు నిర్వహిస్తున్న వైద్యశాలల్లో తనిఖీలు నిర్వహించారు. ఆర్ఎంపీలు వీరారెడ్డి, షేక్ సుల్తాన్, ఎండీ మహబూబ్ అలీ తమ పరిధి దాటి ఆసుపత్రులు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. బెడ్లు ఏర్పాటు చేసి సైలెన్లు వినియోగించడం, స్టెరాయిడ్స్, యాంటీ బయోటిక్స్ రోగులకు ప్రిస్క్రైబ్ చేస్తున్నారని అధికారులు ఆధారాలు సేకరించారు. ఆర్ఎంపీలు కేవలం ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలని, అతిక్రమించిన ఆ ముగ్గురిపై ఎన్ఎంసీ చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని డా.నరేష్ కుమార్ తెలిపారు.



# మండల, గ్రామ వారీగా ఇందిరమ్మ ఇండ్ల పట్టాల జాబితా సిద్ధం చేయాలి

- ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కార వేగాన్ని పెంచాలి
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి
- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

ప్రజా జోతి ప్రతినిధి /నల్గొండ
గ్రామీణ స్థాయిలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారం బాగున్నప్పటికీ,పట్టణస్థాయిలో దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని ఈ విషయంలో మున్సిపల్ కమిషనర్లు,ఆర్డీవోలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు.సోమవారం ఆయన ఎల్ ఆర్ ఎస్ ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు ,డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు, తదితర అంశాలపై ఆర్డీవోలు,మున్సిపల్ కమిషనర్లు తదితరులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.కొండమల్లేపల్లి వంటి గ్రామీణ మండలంలో గత వారం వెయ్యి ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, వారిని స్ఫూర్తిగా తీసుకొని మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో దరఖాస్తుల పరిష్కార వేగం పెంచాలని, వీటి విషయంలో నిర్లక్ష్యం చూపిస్తే సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. ఇరిగేషన్, రెవిన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు అందరూ సమన్వయంతో ఒక చోట కూర్చొని దరఖాస్తుల పరిష్కారాన్ని పూర్తి చేయాలని చెప్పారు. 2014 కు మిగతా 2లో..

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి
- ఎమ్మెల్యే కుంభం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
- రైతుల సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే



భూదాన్ పోచంపల్లి,అక్టోబర్ 14(ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సన్నరకం దొడ్డు రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. రైతులు ధాన్యం తెచ్చేటప్పుడు భూమి పాసుబుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా జిరాక్స్ ప్రతులు, మెబైల్ నెంబర్ ఉండాలన్నారు. రైతులు తమ ఫోన్ నెంబర్ ఆధార్ కార్డు నెంబర్ తో అనుసంధానం మిగతా 2లో..

# ఎస్సీ వర్గీకరణ జోలికి వస్తే ముఖ్యమంత్రి మార్పు కాయం

- వర్గీకరణ కాంగ్రెస్ పాలసీనా.. రేవంత్ రెడ్డి సొంత ఎజెండానా ?
- సీఎంకు దళితులపై ప్రేమ ఉంటే రిజర్వేషన్లను పెంచాలి
- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ జి. చెన్నయ్య
- ఎస్సీ వివిపిఎస్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలో భారీ ర్యాలీ

ప్రజా జోతి ప్రతినిధి /నల్గొండ
ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ జోలికి వచ్చి ఎస్సీలను వర్గీకరించాలని చూస్తే రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు ఖాయమని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ జి. చెన్నయ్య, కో చైర్మన్ బాలకిషన్ హెచ్చరించారు.ఎస్సీ వర్గీకరణ కాంగ్రెస్ పాలసీనా.. లేక రేవంత్ రెడ్డి ఎజెండానా చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బస్సు యాత్ర సోమవారం జిల్లా కేంద్రానికి చేరుకున్న ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా చైర్మన్ లకుమాల మధుబాబు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా జిల్లా కేంద్రంలోని భాస్కర్ టాకీస్ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నల్లగొండ పట్టణంలో మిగతా 2లో..



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



మొదటిపేజీ తరువాయి..

చేసుకోవాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించే కనీస మద్దతు ధర గ్రేడ్ ఏ రకము రూ. 2320/, సాధారణ రకము రూ. 2300/, పొందాలన్నారు. సన్నరకం ధాన్యంకు రూ.500 బోనస్ కల్పిస్తామని చెప్పారు. రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. రైతులు ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత ట్రక్కు సీటు ఇవ్వాలని, రైతులకు గతంలో కొన్ని ఇబ్బందులు ఏర్పడ్డాయని మళ్లీ అలాంటి ఇబ్బందులు, అవకతవకలు జరగకుండా అధికారులు చూడాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రైతుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి జిల్లా సివిల్ సప్లై అధికారి వనజాత ఎమ్మార్వో మందాడి మహేందర్ రెడ్డి ఏడిఏ వెంకటేశ్వర్లు, ఏవో శైలజ పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, డైరెక్టర్లులు రామ సానీ చంద్రశేఖర్ రెడ్డి , మద్ది చంద్రారెడ్డి, కుసుకుంట్ల అలివేలు మంగ కొండల్ రెడ్డి,ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, నల్ల కిష్టమ్మ ఉండాటి మల్లేష్ ఎడ్ల సహదేవ్ కంబాలపల్లి సత్తయ్య గుర్రం నర్సిరెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి దారెడ్డి వేణుగోపాల్ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ నాయకులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల, గ్రామ వారీగా ఇందిరమ్మ ఇండ్ల పట్టాల జాబితా సిద్ధం చేయాలి

మొదటిపేజీ తరువాయి..

ముందు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు ఇచ్చి బ్యాంకుల్లో మార్టి గేజ్ లో ఉండి రిలీజ్ అయిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల లబ్ధిదారుల జాబితాను మండలాలు ,గ్రామాల వారిగా శనివారం లోపు తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ, మున్సిపాలిటీ వార్డుల వారిగా ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.డబుల్



బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయిన చోట పారదర్శకంగా లబ్ధిదారుల గుర్తింపు పూర్తిచేయాలని, 10 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి కావాలని అన్నారు.తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, వర్షాలకు దాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షం వస్తే తక్షణమే టార్పాలిన్లు కప్పాలని,ఎట్టి పరిస్థితులలో వర్షానికి ధాన్యం తడవకూడదని ఈ విషయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యం లారీలో లోడ్ అయ్యే వరకు రైతులు అక్కడే ఉ ఒడేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.ఇంకా బాగా పనిచేసి ధరణి దరఖాస్తులను పూర్తి చేయాలని, ప్రత్యేకించి తిరుమలగిరి సాగర్ లో చేపట్టిన పైలట్ ప్రాజెక్టు కింద సర్వే ,సబ్ డివిజన్ రికార్డ్ వంటి పనులనుంటిని నవంబర్ 15 లోపు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ ఇంచార్జ్ ఆర్ డి ఓ శ్రీదేవి, దేవరకొండ ఆర్ డి ఓ శ్రీరాములు, చండూర్ ఆర్డీవో సుబ్రహ్మణ్యం, నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, తదితరులు ఈ టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడారు.

# ఎస్సీ వర్గీకరణ జోలికి వస్తే ముఖ్యమంత్రి మార్పు కాయం

మొదటిపేజీ తరువాయి..

కళాకారులతో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం టీఎన్జీవోఎస్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చెన్నయ్య మాట్లాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దళితులపై ప్రేమ ఉంటే 15 శాతం ఉన్న రిజర్వేషన్లను 30 శాతానికి పెంచాలని,2014 నుండి ఎస్సీ కులగల చేపట్టాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ విషయంలో దేశంలో ఏరాష్ట్రం లో లేనివిదంగా అత్యుత్సాహం చూపిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉ మ్మడి ఆంధ్రప్రదేశ్ లోని అంశాలను,2011 జనాభ లెక్కల ఆదారంగా పరిగనిస్థామనటం సరికాదని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా ఎస్సీ డిక్లరేషన్ ఎందుకు అమలు చేయలేకపోయారు? ఎస్సీ బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఎందుకు ఇవ్వలేకపోయారో చెప్పాలని ప్రశ్నించారు.ఎస్సీ వర్గీకరణ అంశాన్ని సాకుగా చూపి మొత్తం ఉద్యోగాల భర్తీనే నిలిపివేసే ఆలోచన తో సీఎం ఉన్నారని ఆరోపించారు.

అంటరాని తనం సామాజిక వివక్షత పునాదిగా భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను ఆర్థిక పరమైన తేడాలు చూపుతూ ఎస్సీ లను వర్గీకరణ చేస్తామనటం రాజ్యాంగ స్ఫూర్తికి,ఆర్టికల్ 341 విరుద్ధమని పునరుద్ఘాటించారు. ఎస్సీ వర్గీకరణ తెలంగాణలో అవసరమే లేదని,తెలంగాణలో ఎక్కువ లబ్ధి పొందింది మాదిగ లేనని తెలిపారు.

మాల మంత్రి లేని ఉత్తం కుమార్ రెడ్డి నేతృత్వంలోని మంత్రుల ఉప సంఘాన్ని వెంటనే రద్దు చేయాలని, కాంగ్రెస్ పార్టీ విధాన మైన కులగణనను వెంటనే



అయినప్పటికి దళితుల స్థితిగతుల అద్యాయ నానికి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ జనాబా లెక్కలు తీసుకుంటా మని ముఖ్యమంత్రి చెప్పడాన్ని ఎస్సీ వరీకరణ వ్యతిరేక పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 తరువాత ఉన్న అధికారిక జనాబా లెక్కల ఆదారంగా దళితుల స్థితిగతులపై అధ్యయనం చేసి వెనుకబడ్డ కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్య, ఉద్యోగ,సంక్షేమ పదకాలైన మూడెకరాల భూమి,దళిత బందు, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మొదలైన వాటిలో ఎవరు ఎక్కువ లబ్ధి పొందారో లెక్కలు తీసి ఇప్పటి వరకు ఎలాంటి లబ్ధి పొందని వెనుకబడిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ద్వారా అభివృద్ధి పదం లోకి తీసుకు రావాలని, వర్గీకరణ సాకు తో దళితులను చీల్చి రిజర్వేషన్లను విచ్చినం చేసే కుట్రలను చేయవద్దని చెన్నయ్య సూచించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం జరిపించి 22 శాతం గా ఉన్న ఎస్సీల జనాభా కనుగుణంగా రిజర్వేషన్లను వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు.గత 30 ఏళ్లుగా మాలలు పూర్తిగా అన్యాయానికి గురయ్యారని ఆవేదన చెందారు. గత ఎన్నికల్లో రేవంత్ రెడ్డిని సీఎం చేయాలని మాలలు అహర్నిశలు పనిచేశారని గుర్తు చేశారు. ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం పనిచేసిన మందకృష్ణ మాటలు విని మాలలకు అన్యాయం చేయాలని చూస్తే సీఎం పై తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు. వర్గీకరణ పై ముఖ్యమంత్రి తీసుకుంటున్న చర్యలను బేషరతు గా వెనకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి రవి,చెరుకు రాంచందర్, మేక వెంకన్న, బూర్గుల వెంకటేశ్వర్లు,గోపాజు రమేష్, మంచాల లి%శీ%గా స్వామి, జి. శీను, నల్లాల కనకరాజు,కరణం కిషన్, తల్లమాల హస్సేన్, జిల్ల కో కన్వీనర్లు చింతపల్లి బాలకృష్ణ, గోలి సైదులు,అద్దంకి రవి, ఉద్యోగ, మహిళా నాయకులు పాల్గొన్నారు.జ

# కుల గణన పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

## – బీసీ నేత ధనుంజయ నాయుడు

హుజూర్ నగర్, అక్టోబర్ 14( ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేపట్టాలన్న సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉ పాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. సోమవారం హుజూర్ నగర్ లోని సిపిఐ కార్యాలయం అనుమాల లింగయ్య భవన్ లో ఆయన మాట్లాడుతూ కులగణన చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 18 జారీ చేయడం బీసీల విజయంగా భావిస్తున్నామని,బీసీ కుల గణన చేపట్టి జనాభా దామాషా పద్దతుల్లో ఆయా కులాల జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయ రిజర్వేషన్ తో పాటు బడ్జెట్లో కూడా అంతే నిష్పత్తిలో నిధులు కేటాయించాలని పలు బీసీ సంఘాలు విభిన్న రూపాల్లో ఆందోళన చేసిన ఫలితంగా ఇది సాధ్యమైంది ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు మామిడి నరసయ్య, అంజయ్య పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి
మంగళవారం, 15 అక్టోబర్ 2024

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 14(ప్రజా జ్యోతి): జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 18





దరఖాస్తులను స్వీకరించారు. అందులో రెవిన్యూ శాఖ 6, జిల్లా పంచాయతీ శాఖ 4,జిల్లా ఎంప్లాయ్ మెంట్ 3 డిఇఇ హౌసింగ్,మున్సిపాలిటీ,అటవీ శాఖ, పోలీస్ శాఖ,ఆరోగ్యశాఖ నుండి ఒక్కొక్కటి చొప్పున రావడం జరిగింది . ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా ముఖ్య కార్య నిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పశు వైద్య, సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమం

ఆలేరు, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి): ఈనెల 15 నుండి నవంబర్ 14 వరకు పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ల ఆధ్వర్యంలో గాలికుంటూ వ్యాధి నివారణకు ఉచిత వ్యాధి టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలేరు మండల పశు వైద్యాధికారిని చైతన్య తెలిపారు. ఆలేరు మండలంలోని ఆలేరు, బహదూర్ పేట, మంతపురి, గుండ్లగూడెం, కంది గడ్డ తండా, సాయి గూడెం, రెడ్డిగూడెం, కమ్మ గూడెం, శివ లాల్ తండా, షారాజీపేట, టంగుటూరు, కొల్లూరు, గోలకొండ, శర్బనాపురం, తూర్పు గూడెం, నందగూడెం, మదనపల్లి, రామసముద్రం, సోమరాజు బావి, వంచగూడెం, కొలనుపాక, శ్రీనివాసపురం, రాఘవపురం, పటేల్ గూడెం, బైరాం నగర్ గ్రామాలలో ఈ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## మల్లెల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 12వ వార్డులో చీరల పంపిణీ

ఆలేరు, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి): సద్దుల బతుకమ్మ, దసరా పండుగ పురస్కరించుకొని మల్లెల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలోని 12వ వార్డులో ఫౌండేషన్ చైర్మన్ మల్లెల శ్రీకాంత్ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. 12వ వార్డులో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో చేస్తున్నామని, 12వ వార్డు కు చెందిన ఓటర్లకు తాను అందుబాటులో ఉంటూ అందరి యోగక్షేమాలను కనిపెడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అన్ని రంగాలలో అభివృద్ధి జరిగిందని, గత పాలకుల నిర్లక్ష్యంతో ఆలేరు పట్టణము అభివృద్ధికి దూరమైందని, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దూర దృష్టితో ఆలేరు పట్టణంలో పలు అభివృద్ధి పనులు వేగంగా చేపడుతున్నాడని కొనియాడారు.



# ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

ప్రజా జోతి ప్రతినిధి /నల్గొండ

2009-10 సంవత్సరానికి చెందిన 10వ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.జిల్లా పరిధిలోని



శాలిగౌరారం మండలం లోని జిల్లాపరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం సీఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు.అందరూ విద్యార్థులు వారి వారి కుటుంబాలతో విద్యార్దులు, ఉపాధ్యయులు కలిసి గత రోజులు గుర్తు చేసుకున్నారు.

వారి యొక్క అనుభవాలుఈ సందర్భంగా తెలియజేసారు.ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ యొక్క బ్యాచ్ లో మాకు పాస్ పర్సంటేజ్ ఎక్కువ వచ్చింది అని ఈ బ్యాచ్ లో ఎక్కువ మంది ప్రభుత్వ ఉద్యోగులు సాధించడం చాలా అనందకరం అని తెలియజేసారు. మా విద్యార్థులు



ఇంక భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు ఎదగాలినీ అని ఆశించారు.ఈ యొక్క కార్యక్రమం లో హెడ్ మాస్టర్ రవీందర్, ఉపాధ్యయులు నరసింహ చారి, లింగయ్య రమణమ్మ,సైదులు, గంగాధర్ , నాగయ్య,చంద్రశేఖర్, కోటిలింగం,రామాచారి ,విజయ్ మరియు విద్యార్థులు జి.సతీష్,శివాజీ,ఉపేందర్, మురళి,హరీష్,యదగిరి అరుణ,నాగేంద్ర,సుజాత తదితరులు పాల్గొన్నరు.

# మానవ హక్కుల పరిరక్షణ యే సాయిబాబాకు అసలైన నివాళి

కోదాడ టౌన్ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)

దేశవ్యాప్తంగా మానవ హక్కుల పరిరక్షణకు ప్రజాస్వామిక వాదులు నడుంబించాలని అదే ప్రొఫెసర్ సాయిబాబా కు ఘన నివాళి అని పి డి ఎస్ యు పూర్వ విద్యార్థినేత లు రాయపూడి చిన్ని బంగారు నాగమణి పందిరి నాగిరెడ్డి లో స్పష్టం చేశారు.. సోమవారం స్థానిక ఎమ్ ఎస్ కళాశాలలో మానవ హక్కుల నేత ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయిబాబా మరణం ముమ్మాటికి రాజ్యం చేసిన హత్య అని పేర్కొన్నారు.. రాజ్యాన్ని కూల్చేందుకు కుట్రపన్నారని అభియోగంతో సాయిబాబాను జైలు పంపినప్పటికీ ఆయన నిర్దోషి అని న్యాయస్థానం విడుదల చేసిందని పేర్కొన్నారు. 10 సంవత్సరాలు 90% అంగవైకల్యంతో ఉన్న ఆయనకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో అనారోగ్యం పాలయ్యారని పేర్కొన్నారు... ప్రశ్నించిన ప్రతి పౌరుడిపై అర్బన్ నక్సలైట్ అనే ముద్ర వేసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జైలుకు పంపించడం పరిపాటయింది అన్నారు.. పీడిత ప్రజల హక్కులకు భంగం కలిగినప్పుడు స్పందించిన మానవతావాది సాయిబాబా అని కొనియాడారు. జైలు జీవితం గడిపినప్పుడు అనారోగ్యంతో ఉన్న సాయిబాబాకు చికిత్స కూడా కరువైందని అందుకే విడుదలైన 10 నెలలకే కన్నుమూశారని ఆవేదన వ్యక్తం చేశారు. పౌర హక్కులకు భంగం కలుగుతున్న నేటి పరిస్థితిలో



వామపక్ష ప్రజాస్వామ్యవాదులు ఐక్యమై ఉద్యమించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.. ఈ సమావేశంలో రామ నరసయ్య మస్తాన్ కోటయ్య హరికిషన్ రావు బడుగుల సైదులు ఉదయగిరి వి నరసింహారావు రాయపూడి వెంకటనారాయణ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీలను నేటితో పూర్తి చేయాలి : కలెక్టర్ నారాయణ రెడ్డి

ప్రజా జోతి ప్రతినిధి/నల్లగొండ

ఇందిరమ్మ కమిటీలను మంగళవారం లోగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో



భాగంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.అనంతరం వివిధ అంశాలపై జిల్లా అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి చైర్మన్ గా , స్వయం సహాయక మహిళ సంఘాల నుండి ఇద్దరు ఎస్ సి, ఎస్టీ ,బీసీ ,ఇతరుల నుండి ముగ్గురు,కన్వీనర్ గా గ్రామ పంచాయతీ కార్యదర్శి తో గ్రామస్థాయిలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని ,అలాగే మున్సిపల్ పట్టణ స్థాయిలో వార్డ్ కౌన్సిలర్ లేదా ప్రత్యేక అధికారి చైర్మన్ గా, స్వయం సహాయక మహిళా సంఘాల నుండి ఇద్దరు,ఎస్ సి, ఎస్టీ ,బీసీ, ఇతరుల నుండి 3, వార్డు అధికారి కన్వీనర్ గా ఉండేలా వార్డు కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు, ఈ మొత్తం ప్రక్రియ మంగళవారం నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.గతంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు ఇచ్చి బ్యాంకు మార్టిగేజ్ నుండి రిలీజ్ ఆయన పట్టాలను మండలాలు, గ్రామాల వారిగా



జాబితా రూపొందించి సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పది రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి కావాలన్నారు. ఈ విషయంపై మండల ప్రత్యేక అధికారులు ఈ నెల 16 న వారి మండలాలకు వెళ్లి పర్యవేక్షించాలని చెప్పారు.జిల్లాలో తక్షణమే నిర్దేశించిన చోట ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆదేశించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయిన చోట లబ్ధిదారుల జాబితాను పారదర్శకంగా రూపొందించాలని చెప్పారు.ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులన్నింటిని వెంటనే పరిష్కరించాలని, ఫిర్యాదులు పెండింగ్ లో ఉంచవద్దని తెలిపారు . సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం( 34) మంది ఫిర్యాదులుదారులు వారి ఫిర్యాదులను సమర్పించగా అందులో రెవెన్యూ శాఖకు సంబంధించి (24),ఇతర శాఖలకు సంబంధించి (10) ఫిర్యాదులు ఉన్నాయని వ్యక్తం చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాజీనామా

### పార్టీకోసం కష్టపడ్డ కొత్తవారికి అవకాశం ఇవ్వాలి
### కాంగ్రెస్ సీనియర్ నాయకులు తడక వెంకటేశ్వర్లు

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి)



వలిగొండ, భూదాన్ పోచంపల్లి మండలాలకు చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి తడక వెంకటేశ్వర్లు వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేశారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అందెం సంజీవ రెడ్డికి రాజీనామా లేఖను అందజేశారు. అనంతరం తడక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం శక్తివంచన లేకుండా పనిచేశాను. పార్టీ పదవి వున్న లేకున్నా పార్టీ కోసం పని చేయడానికి ఎల్లప్పుడు సిద్ధంగానే వుంటాను. పార్టీ గెలుపు కోసం పనిచేసి పదవి రానీ కొత్తవారికి అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నాను. సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. నాయొక్క రాజీనామా ఆమోదించగలరని కోరారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటా..

### మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 14, (ప్రజాజ్యోతి) :
బిఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని మునుగోడు



మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామ ప్రాచీన శివాలయం మాజీ చైర్మన్ వర్ధన్ నాగార్జున కు ఇటీవల సర్జరీ జరిగింది. సోమవారం నాగార్జున ఇంటికి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వెళ్లి పరామర్శించారు. కుటుంబానికి ధైర్యం చెప్పారు. పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకుడు కూసుకుంట్ల సత్తిరెడ్డి, మండల కమిటీ అధ్యక్షుడు నర్రి నరసింహ, సర్వేలు మాజీ సర్పంచ్ కట్టెల బిక్షపతి, దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ వెనుముల జగన్ రెడ్డి, నాయకులు నల్పరాజు స్వామి, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కట్టెల మల్లేష్, ఈసం శేఖర్, మొగిలి పాక వెంకటేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణేశ్వరి మాత ఆశ్రమం లో శత ఘటాభిషేకం

సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్ 14, (ప్రజాజ్యోతి) :
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని అన్నపూర్ణేశ్వరి మాత ఆశ్రమం లో ప్రతిష్టించిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం శతఘటభిషేకం నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రాచీన శివాలయం నుండి చౌరస్తాలోని రామాలయం వరకు మహిళలాభక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం అన్నపూర్ణేశ్వరి మాత ఆశ్రమంలో శతఘటభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకుడు శంకరానంద స్వామి, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం సేకరణ పై కంట్రోల్ రూమ్ ప్రారంభించిన కలెక్టర్

ప్రజా జోతి ప్రతినిధి/నల్లగొండ
వానాకాలం ధాన్యం సేకరణ పై ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ బాగా పని చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు.సోమవారం



ఆయన వానకాలం ధాన్యం సేకరణకు సంబంధించి సమాచారం ,ఫిర్యాదుల స్వీకరణకు ఉద్దేశించి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం ధాన్యం కొనుగోలు లో ఏవైనా సమస్యలు తలెత్తినా రైతులు లేదా ఇతరులు ఈ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన, 24 గంటలు పని చేసే ఫోన్ నెంబర్ 9963407064 నంబర్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటలకు పని చేసే విధంగా రెండు విడతలలో విధులు నిర్వహించేలా సిబ్బందిని నియమించడం జరిగిందని చెప్పారు, ఈ కంట్రోల్ రూమ్ లో వ్యవసాయ, మార్కెటింగ్, పౌరసరఫరాలు, రెవెన్యూ తదితర శాఖలకు సంబంధించిన సిబ్బంది పని చేస్తారని స్పష్టం చేశారు. ముఖ్యంగా కొనుగోలు కేంద్రాలలో ఏదైనా ఇబ్బందులు ఏర్పడినా, లేదా ఎక్కడైనా ధాన్యం కొనుగోలు జరగకపోయినా వెంటనే కంట్రోల్ రూమ్ కి ఫోన్ చేసి



తెలియజేయవచ్చని చెప్పారు, సంబంధిత అధికారులతో ఆ సమస్యను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు.అదేవిధంగా రాష్ట్రస్థాయిలో సైతం ధాన్యం సేకరణ,కొనుగోలు కు సంబంధించి ఫిర్యాదుల స్వీకరణకు రాష్ట్రస్థాయి-ిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, రాష్ట్రస్థాయి కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1 9 6 7 లేదా 180042500333 నంబర్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని ఆయన స్పష్టం చేశారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డీఎస్ఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లు విడుదల చేయాలి:సూర్యనారాయణ రెడ్డి

భువనగిరి,అక్టోబర్ 14(ప్రజాజ్యోతి):



ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లు విడుదల చేయాలని డిగ్రీ అండ్ పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా తెలంగాణలో దాదాపు 25 వేల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి కోసం అన్ని రకాల విద్య సంస్థలను ఇంజనీరింగ్ కళాశాలలు మినహాయించి స్థాపించి ప్రతి సంవత్సరం సుమారుగా రెండు లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలను కల్పిస్తూ 11 లక్షల మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని అన్నారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం సుమారు 2500 కోట్లు మొత్తం ప్రొఫెషనల్ మరియు నాన్ ప్రొఫెషనల్ కళాశాలలో ఫీజు రీయింబర్స్మెంట్ పథకానికి కేటాయిస్తున్నారు. అందులో ఇంజనీరింగ్ కళాశాలలో మీనాక్షి మిగతా అన్ని రకాల విద్యా సంస్థలు చదువుతున్న విద్యార్థులకు చెల్లించేది కేవలం 50% మాత్రమే. అంటే సుమారుగా 1250 కోట్లు కానీ ఫీజు మెంబర్స్ మన ద్వారా లబ్ది పొందుకున్న విద్యార్థుల సంఖ్య 11 లక్షల మంది విద్యార్థులని అన్నారు. 2021 22 సంవత్సరం గాను 20 % 2022 23 సంవత్సరానికి గాను 70% 2023 24 సంవత్సరానికి పూర్తి రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ కాయలు ఉన్నాయని తెలిపారు.గత పది నెలల నుండి కళాశాలల కొరకు విడుదల చేసిన టోకెన్స్ మొత్తం సుమారు 12 వందల కోట్లు ఉంటాయని తెలిపారు.

అలాగే ప్రస్తుతం కళాశాల అద్దె భవనాలు కట్టలేక నీ జీతాలు చెల్లించలేక అప్పులు కట్టక దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కళాశాలల పరిస్థితి వివరించానని వారు వెంటనే స్పందించి త్వరలో ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అది కేవలం హామీవరకే పరిమితమైందని వాపోయారు.ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి విద్యార్థులకు సంబంధించిన ఫీజులు స్కాలర్షిప్లు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనియెడల నిరవధికంగా కళాశాలలు బంధు నిర్వహించి రోడ్లపైకి వచ్చి



ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు.

# డిగ్రీ కళాశాలల నిరవధిక బంద్

### ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్

భువనగిరి,అక్టోబర్ 14(ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలనీ తెలంగాణ,అఫిలియేటెడ్ డిగ్రీ అండ్,పీజీ కాలేజ్




మేనేజ్మెంట్ అసోసియేషన్,మహాత్మా గాంధీ,యూనివర్సిటీ పరిధి ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ అన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశం లో వారు పాల్గొని మాట్లాడుతూ ఫీజు,రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ సకాలంలో ప్రభుత్వం విడుదల చేయక పోవడంతో తెలంగాణలోని ప్రైవేటు,డిగ్రీ,పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరవధిక బందుకు పిలుపునివ్వడం జరిగిందని అన్నారు.గత మూడు సంవత్సరాల నుంచి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతోప్రత్యక్షంగా పరోక్షంగా దాదాపుగా 50 వేల ఎంప్లాయిస్ కుటుంబాలు ఉపాధి,కోల్పోయి ఈరోజున రోడ్డు మీదకు వచ్చే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రైవేటు కళాశాలలు, విద్యార్థులు యాజమాన్యాలు కీలక భూమిక పోషించాయని అన్నారు.తెలంగాణ తెచ్చుకున్న రాష్ట్రంలో కళాశాలలు,మూతపడే పరిస్థితి రావడం చాలా దురదృష్టక్రమని ఇంతటి దారుణమైన పరిస్థితి.ఎప్పుడు చూడలేదని అన్నారు. ఇప్పుడైనా విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ యాకూబ్,జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ మణిపాల్ రెడ్డి ప్రగతి,డిగ్రీ కళాశాల,వలిగొండ వైస్, ప్రిన్సిపల్ ధనుంజయ్, గిరిబాబు, సరస్వతి డిగ్రీ కళాశాల రాజపేట కరస్పాండెంట్ సురేందర్ మరియు ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపిన ప్రైవేట్ జూనియర్ కళాశాల రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సింగన బోయిన మల్లేశం,ఉమ్మడి నల్గొండ జిల్లా జాయింట్ సెక్రటరీ మధిర మల్లేశం తోపాటు కొలను శ్రవణ్ రెడ్డి,బర్ల బిక్షం,వెంకటేష్, రామకృష్ణ,వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని సత్కరించిన బేగంపేట దుర్గా భవాని యూత్ అసోసియేషన్

రాజపేట అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి ) రాజాపేట మండలం బేగంపేట గ్రామంలోని దుర్గ భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎస్సై ఉ




పేందర్ యాదవ్ కి, ఏఎస్ఐ ప్రకాష్, నాయుడు, ఉపేందర్ లకు జెల్ల పరమేష్ యువసేన తరపున జెల్లా పరమేష్ , దుర్గ భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో జెల్ల పరమేష్, సకినాల రాజు జెల్ల ప్రణీత్ ,ప్రదీప్ నరేష్ ప్రహ్లాద్ తోట శివ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్య అలయ్ బలయ్ కార్యక్రమంలో రాజపేట నాయకులు

రాజపేట, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి): దసరా శుభాకాంక్షలు తెలుపుతూ అలయ్ బలయ్ కార్యక్రమంలో రాజపేట మండల ముఖ్య నాయకులు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల



ఐలయ్యని కలిశారు. రాజపేట తాజా మాజీ సర్పంచి భర్త ఆడెపు శ్రీశైలం, మాజీ సర్పంచి అంకతి బాలయ్య, రైతు మండల కోఆర్డినేటర్ గౌటే లక్ష్మణ్, మాజీ జెడ్పిటిసి నాగిర్తి రాజిరెడ్డి, సురేష్, రాంగోల శ్రీనివాస్, రాజపేట మండల నాయకులు పెద్దల ప్రభాకర్ పాల్గొన్నారు.

## 16న నిడమనూరుకు మంత్రులు,ఎంపి,ఎమ్మెల్యేలు రాక..

**-నిడమనూరు నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్, పాలకవర్గం ప్రమాణస్వీకారం**
**-ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరుకానున్న పలువురు మంత్రులు, మాజీ సిఎల్పీ నేత,ఎంపీ, ఎమ్మెల్యే లు రాక**



నిడమనూరు, అక్టోబర్ 14(ప్రజాజ్యోతి): నిడమనూరు వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గం సభ్యులు బుధవారం ఉదయం 10:30కు నిడమనూరు మండలకేంద్రంలో బాలాజీ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించనున్నట్లు నిడమనూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యడవెల్లి రంగశాయిరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా నిడమనూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యడవెల్లి రంగశాయి రెడ్డి,నిడమనూరు నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యనారాయణ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు ,రాష్ట్ర రోడ్డు భవనాల శాఖా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ,నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ,నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి లు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిడమనూరు,త్రిపురారం మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలు, రైతులు, హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట నిడమనూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,పాలకవర్గం డైరెక్టర్ లు, తదితరులు ,పాల్గొన్నారు .

# సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి...

## సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి జహంగీర్ డిమాండ్

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 14, (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం మునుగోడు నియోజకవర్గం లోని సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తిచేయాలని సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ డిమాండ్ చేశారు. సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామంలో సోమవారం సిపిఎం గ్రామ శాఖ 12వ మహాసభను నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన జహంగీర్ మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే ఇందిరమ్మ కమిటీలను రాజకీయాలకు అతీతంగా గ్రామ సభలలో ఎంపిక చేయాలని సూచించారు. గత ప్రభుత్వం కూడా ప్రభుత్వ పథకాలలో రాజకీయ జోక్యం చేసుకున్నందువల్లే ప్రజలకు దూరమైందని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రాజకీయాలను దూరం పెట్టి గ్రామసభల ద్వారా ఇందిరమ్మ కమిటీలను ఎంపిక చేయాలని లేదంటే టిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. అనంతరం గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా సుర్వి కిరణ్, మహిళా కార్యదర్శిగా మల్లేపల్లి లలితలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దోనూరు




నర్సిరెడ్డి, జిల్లా నాయకులు జి. శ్రీనివాసాచారి, సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, దొంతగోని పెద్దలు, సుర్వి కృష్ణమూర్తి, మల్లేష్, లలిత, కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బేగంపేట లో కుమారి కీర్తి సహస్ర నృత్య ప్రదర్శన

## నగదు పురస్కారంతో సత్కరించిన జెల్ల పరమేష్

రాజాపేట అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి) హరే రామ హరే కృష్ణ భక్త బృందం అధ్యక్షుడు చెడదీపు సత్యనారాయణ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా యూత్ అసోసియేషన్ నిర్వహిస్తున్న



శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం కుమారి కీర్తి సహస్ర వారి నృత్య ప్రదర్శన జరిగింది.
ముందుగా గణపతి నృత్య గీతికతో మొదలుపెట్టి ఐదు నృత్య గీతాలకు తాను చేసిన అభినయ నృత్యం ఒక గంట పాటు చూపరులను కట్టిపడేసింది. హైదరాబాదుకు చెందిన కుమారి కీర్తి సహస్ర తల్లిదండ్రులు వాడపల్లి శ్రీనివాస్ చైతన్యలు. ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న కీర్తి సహస్ర గురువు శోభారాణి. కుమారి కీర్తి సహస్ర, భారతి విద్యాపీట్ పూనే వారి నుండి భరతనాట్యం ఫౌండేషన్ కోర్సెను కూడా పూర్తి చేసింది. చాలావరకు రవీంద్ర భారతి, బిర్లా ఆడిటోరియం, హరిహర కళాభవన్, ఎన్టీఆర్ కళామందిర్ తిరుపతిలోని మహతి ఆడిటోరియం వంటి కళాక్షేత్రలలో నృత్య ప్రదర్శనలు చేశారు . ఆమె ప్రదర్శనలకు ఉగాది నర్తన బాల పురస్కార్ అవార్డు నృత్య తరంగిణి అవార్డు, అభినవ నర్థకి అవార్డు తోపాటు ఐ. సి. ఎం. డి. ఎ వారు వెండి పథకంతో సత్కరించారు.
ఎన్నెన్నో పెద్ద పెద్ద కళాక్షేత్రాలలో ప్రదర్శనలు ఇచ్చి కూడా మారుమూల గ్రామమైన బేగంపేటలో నృత్య ప్రదర్శన ఇచ్చినందుకు గ్రామంలోని ప్రముఖ సామాజిక వేత్త జెల్ల పరమేష్ గౌడ్ నగదు పురస్కారంతో సత్కరించారు. ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు బేగంపేట మాజీ ఎంపీటీసీ బోగ హరినాథ్ గారు ప్రత్యేకంగా అభినందించారు . ఈ కార్యక్రమంలో హరే రామ హరేకృష్ణ భక్త బృందం సభ్యులు వీరయ్య బాలరాజు, రామచంద్రం, నిర్మల,శ్రావణి, కవిత, కావ్య, అంబా బాయ్, శ్రీదేవి, భారతమ్మ, ఉమా, తో పాటు దుర్గ యూత్ అసోసియేషన్ సభ్యులు సాకినాల రాజు, ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

# కలుషిత నీటితో ఇద్దరి ప్రాణాలు పోవడం బాధాకరం

## ఆందోల్ అలయ్ బలయ్‌లో మాజీమంత్రి హరీష్ రావు

సంగారెడ్డి,అక్టోబర్14( : సంగారెడ్డిలో కలుషిత నీటితో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అందోల్‌లో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విజయరామరాజు, అల్లం నవాజ్ రెడ్డి వంటి ముఖ్య నాయకులను కోల్పోవడం నిజంగా ఎంతో బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పార్టీకి చేసిన సేవలను ఎప్పటికీ మర్చిపోమంటూ వారికి నివాళుర్పించారు. అలయ్ బలయ్ పండుగ మన తెలంగాణ ఉద్యమంలో ఎంతో స్ఫూర్తిని నింపిందన్నారు. పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి, ప్రకృతిని పూజించే పండుగలు మన ఆత్మగౌరవానికి ప్రతీకలన్నారు. అన్ని కులాల వారు కలిసి బతుకమ్మ పండగను పంచుకోవడం, గ్రామాలు అంతా జమ్మి పెట్టుకుని అలయ్ బలయ్ చేసుకోవడం నిజంగా మన సంప్రదాయమన్నారు. కేసీఆర్ పాలనలో ఎలాంటి ఇబ్బందులు ఉండేవి కావని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సంగారెడ్డి లో కలుషిత నీటితో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరమన్నారు. మిషన్ భగీరథ ద్వారా బీఆర్ఎస్ ప్రభుత్వం సురక్షిత నీళ్లు అందించిందని.. కానీ, ఇప్పుడు ఆ పని కూడా సరిగా చేయడంలేదని ఆరోపించారు. రైతుబంధు లేదని.. బతుకమ్మ చీరెలు లేవని.. రుణమాఫీ కూడా జరుగలేదన్నారు. డిసెంబర్ 9, పంద్రాగస్టు కూడా ముగిసిందని.. ఇంకా రుణమాఫీ కాలేదన్నారు. మంత్రులు డిసెంబర్ 9కి రుణమాఫీ చేస్తామని చెబుతున్నారని.. కానీ, ఏడాది కాలం గడిచినా అమలు చేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ చేసింది జమ్మి పూజ కాదు.. రాబోయే పోరాటానికి హరీశ్‌రావు ఆయుధ పూజ చేశారు అని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. రాదనుకున్న తెలంగాణనే సాధించాం.. వచ్చిన



తెలంగాణను కాపాడుకునేందుకు అందరం కలిసికట్టుగా పోరాటం చేయాలని రసమయి పిలుపునిచ్చారు. నా చిన్నతనం అంతా జోగిపేటలోనే సాగింది. స్థానికులతో ఆత్మీయ సంబంధాలు ఉన్నాయి. ఎంతో తిప్పలువడి తెలంగాణ సాధించుకున్నాం. ఇవాళ ఉద్యమ రోజులు మళ్లీ గుర్తుకు వస్తున్నాయి. బతుకమ్మ పండుగకు కేసీఆర్ బతుకమ్మ చీరలు పంపిణీ చేసేవారు. గత పదేండ్లలో దసరా, బతుకమ్మ పండుగలను గొప్పగా నిర్వహించుకున్నాం. ఇవాళ ఆ రోజుల్లేవు. ఈ ఏడాది బతుకమ్మ చీరలు ఇవ్వలేదు. ఇప్పుడు వాళ్లే కట్టుకుంటున్నారని కాంగ్రెస్ నేతలను ఉద్దేశించి రసమయి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అలయ్ బలయ్ సందర్భంగా ఇవాళ జరిగింది జమ్మి చెట్టుకు పూజ కాదు. తెలంగాణ సాయుధ పోరాటానికి హరీశ్‌రావు ఆయుధ పూజ చేసిండు. ఈ ఆయుధాలను మళ్లా పట్టుకుందాం.. విడిచిపెట్టేది లేదు. రాదనుకున్న తెలంగాణనే సాధించాం. వచ్చిన తెలంగాణ కోసం కొట్లాడాలి. ఈ ఒక్క ఊరిలోనే దుఃఖం లేదు.. అన్ని ఊర్లలో ప్రజలు దుఃఖంతో ఉన్నారు. తెలంగాణను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. ఎవరితోనైతే కొట్లాడి తెలంగాణను సాధించామో.. ఇప్పుడు వాన్ని వెళ్లగొట్టే వరకు ఒక్కటిగా నిలబడాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. భూమి సూర్యుని చుట్టు తిరుగుతున్నట్టు.. హరీశ్‌రావు తెలంగాణ చుట్టు తిరుగుతున్నాడని రసమయి బాలకిషన్ పేర్కొన్నారు.

## ఉమ్మడి నల్గొండ జిల్లా జట్టుకు ఎంపికైన కోదాడ క్రికెట్ అకాడమీ క్రీడాకారులు సందేశి రీత్విక్, ధరావత్ ఈశ్వర్

కోదాడ టౌన్ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)

కోదాడ, అక్టోబర్ 14:స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తెలంగాణ



ఆధ్వర్యంలో నిర్వహించే 68 వ రాష్ట్ర స్థాయి క్రికెట్ ఉండర్ 14 టోర్నమెంట్ లో పాల్గొనే ఉమ్మడి నల్గొండ జిల్లా జట్టుకు కోదాడ క్రికెట్ అకాడమీ క్రీడాకారులు సందేశి రీత్విక్ ,ధరావత్ ఈశ్వర్ ఎంపికైనట్లు కోచ్ సిద్దిక్ తెలిపారు. వీరు 8 నెలలుగా కోదాడ క్రికెట్ అకాడమీ లో కోచ్ షేక్ సిద్ధిఖ్ వద్ద శిక్షణ తీసుకుంటున్నారు.సందేశి రిత్విక్ జయ స్కూల్ లో 9వ తరగతి,ధారావత్ ఈశ్వర్ హెరాల్ ఫ్యామిలీ స్కూల్ నందు 8 వ తరగతి చదువుతున్నారు.జోగులాంబ గద్వాల్ వేదికగా అక్టోబరు ది 15,16,17,18 తేదీలలో జరిగే రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో ఉమ్మడి నల్గొండ జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు.వీరు ఎంపికైన సందర్భంగా మండల విద్యాధికారి సలీం షరీఫ్,కోదాడ క్రికెట్ అకాడమి ప్రెసిడెంట్ డా. కొత్తపల్లి సురేష్,ఖజమీయ,దుర్గయ్య,సురేష్,జబ్బర్,నాయిని నాగేశ్వర్ రావు,శ్రీకాంత్,నాయిని వేంకటేశ్వర్లు,తదితరులు అభినందనలు తెలిపారు.

## నడిగూడెంలో పిడుగు పడి మహిళ మృతి

నడిగూడెం, అక్టోబర్ 14, ప్రజా జ్యోతి:



నడిగూడెంలో పిడుగు పడి మహిళ మృతి చెందిన సంఘటన జరిగినది. సోమవారం మండల కేంద్రంలోని. గ్రామ చివారు ప్రాంతంలోని గట్టు మైసమ్మ వద్ద కురిసిన వర్షానికి గాను పిడుగు పడి మండలంలోని బృందావనపురం గ్రామానికి చెందిన మామిడి రమణ వయసు 22 సంవత్సరాలు అను మహిళా మృతి చెందారు. ఆమె మృతి పట్ల గ్రామంలో విషాద శాయాలు అలుముకున్నాయి. ఆమె కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.


## నిలబెట్టుకోలేని వాగ్దానాలతో మంత్రిగా కొనసాగటం న్యాయమా? తుమ్మల..

నడిగూడెం ,అక్టోబర్ 14, ప్రజా జ్యోతి:

రైతు రుణమాఫీపై వాగ్దానాన్ని నిలబెట్టు కోలేకపోతూ రోజుకో మాట మార్చుతూ మంత్రిగా కొనసాగటం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు న్యాయం కాదని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు విమర్శించారు. విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ వాగాంబడరంలో శూరత్వమే తప్ప చేతల్లో ప్రయోజనం చూపటం చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని చెప్పారు. ఎన్టీఆర్ ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చి ఇన్నేండ్లుగా తన రాజకీయ జీవితంలో సమర్థుడిగా పేరు తెచ్చుకున్న తుమ్మల నేడు రేవంత్ రెడ్డి స్వార్ధ, మోసపూరిత రాజకీయాల బురదను అంటించుకొని ప్రజల ముఖ్యంగా రైతుల అభిమానానికి దూరం అవుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ గురించి ఈ పది నెలల కాలంలో రేవంత్ రెడ్డి చెప్పిన మాట మీద ఏనాడూ నిలబడక పోగా మాటలు మార్చుతూ రైతుల్ని నానా ఇబ్బందులకు, వ్యయప్రయాసలకు గురి చేస్తున్నాడని విమర్శించారు. ఎన్నికల ముందు సోనియా పుట్టిన రోజున రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసి, అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి ఐన తరువాత వచ్చే సోనియా గాంధి పుట్టిన రోజున అప్పు తెచ్చి రుణమాఫీ డబ్బులు రైతుల ఖాతాల్లో వేస్తామనటం ప్రభుత్వ దివాళా కోరుతనానికి నిదర్శనమని చెప్పారు. తుమ్మలకు ఏమాత్రం నీతి, నిజాయితీ, వ్యక్తిత్వం ఉన్నా రుఫీమాఫీ డబ్బులు తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలని, చేతగాని పక్షంలో మంత్రి పదవికి రాజీనామా చేసి రైతుల పక్షాన నిలబడాలని డిమాండ్ చేశారు.

## గుర్రంపోడు ఎస్ఐ నారాయణరెడ్డిపై సస్పెన్షన్ వేటు

నల్లగొండ,అక్టోబర్14( : గుర్రంపోడు ఎస్ఐ వి. నారాయణరెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. వివాహిత హత్య కేసు విచారణలో నిర్లక్ష్యంగా వహించడంతో పాటు నిందితులను తప్పించేందుకు లంచం తీసుకున్నట్లు నిర్ధారణ కావడంతో ఐజి సత్యనారాయణ ఈ చర్యలు తీసుకున్నారు. గుర్రంపోడు మండలం ముల్కలపల్లిలో ఇటీవల ఓ వివాహిత హత్య జరిగింది. ఈ కేసు విచారణలో ఎస్ఐ నారాయణరెడ్డి నిర్లక్ష్యంగా వహించారనే ఆరోణపణలు ఉన్నాయి. అంతేకాదు, హత్య కేసులో ఎ2, ఎ3 నిందితులను తప్పించేందుకు కానిస్టేబుల్ ద్వారా లక్ష రూపాయలు లంచం తీసుకున్నట్లు బయటకొచ్చింది. ఇది విచారణలో నిజమని తేలడంతో ఐజి సత్యనారాయణ అతన్ని సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇదే కేసులో కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ్ గౌడ్‌తో పాటు మరో కానిస్టేబుల్‌పై విచారణ కొనసాగుతోంది.




## జి ఎన్ ఎం 3 సంవత్సరాల ట్రైనింగ్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

ప్రజా జోతి ప్రతినిధి /నల్గొండ

డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డి ఎం టి ), తెలంగాణ రాష్ట్రము, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ గ్రాంట్ ఇన్ ఎయిర్/ప్రైవేట్ జి ఎన్ ఎం (జనరల్ వర్సింగ్ %డ% మిడ్ వైఫరీ) శిక్షణ సంస్థలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను జి ఎన్ ఎం ట్రైనింగ్ కోర్సు (3 సంల కోర్సు) తో ప్రవేశమునకు అర్హత గల అభ్యర్థుల నుండి ఆన్ లైన్ దరఖాస్తు చేసుకొనటకు ఈనెల 17 వరకు ఈ క్రింద తెరపిన వెబ్ సైట్ లో ఆన్ లైన్ ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన శిక్షణ సంస్థలు తదితర వివరాలకు సంబందిత పెన్సిపాల్స్ జి ఎన్ ఎం ట్రైనింగ్ కాలేజీ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయము నందు సంప్రదించగలరు పూర్తి వివరములను **dimtelangana.gov.in** లో పొందుపర్చబడినవి అని తెలిపారు.

## ఈనెల 17న సిఎం కప్ టార్చ్ ర్యాలీ

### జిల్లా క్రీడల అధికారి సిహెచ్ విష్ణుమూర్తి గౌడ్

ప్రజా జోతి ప్రతినిధి /నల్గొండ :

నల్గొండఈనెల 17న పట్టణంలోని మర్రిగూడ బైపాస్ నుండి గడియారం సెంటర్ వరకు నిర్వహించే సీఎం కప్ టార్చ్ ర్యాలీలో పాల్గొనాలని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి సిహెచ్. విష్ణుమూర్తి గౌడ్ సోమవారం నాడోక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి కప్ 2024 నిర్వహణలో భాగంగా రాష్ట్రంలోని 33 జిల్లాలో టార్చ్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా ఈనెల 17 నర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలోని జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు, సీనియర్ క్రీడాకారులు, పి.ఈ.టీ. సంఘం ఉపాధ్యాయలు,ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల ప్రతినిధులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగ సంఘల ప్రతినిధులు, ఉత్సాహవంతులైన యువతీయ-ువకులు పాల్గొనాలని సూచించారు.

## డిజే సీజ్.. కేసు నమోదు

గరిడేపల్లి అక్టోబర్ 14(ప్రజా జ్యోతి):


డిజే సీజ్ చేసి కేసు నమోదు చేసిన సంఘటన సూర్యాపేట జిల్లా



గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో జరిగినట్లు ఎస్సై సిహెచ్.నరేష్ తెలిపారు.సోమవారం మండల కేంద్రంలోని లచ్యతండాకు చెందిన వాంకుడోత్ శ్రీకాంత్ దుర్గామాత మండపాల వద్ద డిజె పెట్టవద్దని హెచ్చరించిన పట్టించుకోకుండా ఎలాంటి అనుమతులు లేకుండా డీజే పెట్టి శబ్ద కాలుష్యానికి పాల్పడుతూ,ప్రజాశాంతికి భంగం కలిగిస్తున్న శ్రీకాంత్ పై కేసు నమోదు చేసి డిజే సీజ్ చేసినట్లు తెలిపారు.

## సమాజ రుగ్మతలకు బౌద్ధమే శరణ్యం : శాసనమండలి చైర్మన్ గుత్తా

నాగార్జునసాగర్, అక్టోబర్, 14 : సమాజం రుగ్మతలకు బుద్ధుని బోధనలు ఒకటే శరణ్యమని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. బుద్ధ వనంలో ధమ్మ విజయం వేడుకలలో భాగంగా ముందుగా బుద్ధ చరిత వనంలోని బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం నాగార్జునసాగర్‌లో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ నిర్మించిన బుద్ధవనంలో సామ్రాట్ అశోక చక్రవర్తి బౌద్ధ ధమ్మాని స్వీకరించిన రోజు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బౌద్ధ ధమ్మ దీక్ష తీసుకున్న రోజు అయిన అక్టోబర్ 14 సోమవారం నాడు నిర్వహించిన ధమ్మ విజయం వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్వార్థం మితిమీరిన ప్రస్తుత సమాజంలో బుద్ధుని పంచశీల పాటిస్తే యుద్ధాలకు తావే లేదన్నారు. అనంతరం శాసనమండలి సభ్యుడు మంకెన కోటిరెడ్డి మాట్లాడుతూ.. ఇక్ష్వాకుల కాలంలో నాగార్జున కొండలో విలసిల్లిన బౌద్ధాన్ని ప్రస్తావిస్తూ



బుద్ధ వనం రాబోయే రోజులలో అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక కేంద్రంగా మారనుందన్నారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. అన్ని హంగులతో సిద్ధమైన బుద్ధవనం రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో ఆసియాలోనే అరుదైన బౌద్ధ వారసత్వ థీమ్ పార్కుగా గుర్తింపు పొందనున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో లతా రాజా ఫౌండేషన్ సలహాదారు పిఎస్ఎన్ మూర్తి, బుద్ధ వనం ప్రత్యేక అధికారి ఎన్ ప్రకాష్ రెడ్డి, బుద్ధవనం అధికారులు సుధన్ రెడ్డి, ఈమని శివనాగిరెడ్డి, సూర్య ప్రకాష్ రావు, శ్యామ్ సుందర్ రావు, తదితరులు పాల్గొన్నారు

## పశువులకు గాలి కుంటువ్యాధి నివారణ టీకాలు : పశు వైద్యాధికారి డా,బి.రవి నాయక్

గరిడేపల్లి అక్టోబర్ 14(ప్రజా జ్యోతి):

పాడి రైతులు పశువులకు గాలి కుంటువ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని సద్వి నియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డా,బి.రవి నాయక్ తెలిపారు.సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల వ్యాప్తంగా ఈ రోజు నుండి నెల రోజుల వరకు అన్ని గ్రామాల్లో ఉన్నటువంటి మూడు నెలలు పైబడిన అన్ని రకాల పశువులకు ఉచిత సామూహిక గాలికుంటు వ్యాధి టీకాలను, సిబ్బంది నాలుగు బృందాలుగా ఏర్పడి పదమూడు వేల పైచిలుకు పశువులకు వేయన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమన్నారు.ఈ వ్యాధి నివారణకు సంబంధించి పశువులకు టీకాలు వేయడం ఎంతో ఉపయోగమన్నారు.అలాగే వ్యాధిసోకిన పాడి పశువుల్లో తగ్గేపాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించవచ్చున్నారు.కావున రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.